మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 255
పేజీలు : 3

సోమవారం 13.04.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ







# జీతం లేదు... రక్షణ లేదు








- కంపెనీ టార్గెట్స్...రైతుల ఒత్తిడి
- విత్తన కంపెనీలలో ఆర్గనైజర్ల దుస్థితి

**టీ మీడియా ఏప్రిల్ 12 ఖమ్మం / గుంటూరు / వరంగల్ / అనంతపురం ప్రతినిధులు** :తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విత్తన కంపెనీల వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్గనైజర్ల పరిస్థితి రోజురోజుకీ ఆందోళనకరంగా మారుతోంది. రైతులను కంపెనీలతో కలిపే ఈ మధ్యవర్తులు... నేడు ఎన్నో సమస్యలతో పోరాడుతున్నారు.ఉద్యోగులుగా గుర్తింపు లేకపోవడం వల్లవంటి చట్టాల రక్షణ కూడా వీరికి అందడం లేదు.దీంతో ప్రమాదం జరిగినా పరిహారం ప్రశ్నార్థకంగా మారుతోంది.ఫీల్డ్ లో తిరుగుతూ రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు ఎదురైనా... కంపెనీ నుంచి సరైన సహాయం లభించడం లేదని , బాధ్యతలు ఎక్కువ - హక్కులు తక్కువ ఆర్గనైజర్లు వాపోతున్నారు. ఉద్యోగులుగా గుర్తింపు లేకపోవడం వల్లవంటి చట్టాల రక్షణ కూడా వీరికి అందడం లేదు.చాలా చోట్ల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదు.చాలా కంపెనీలు ఆర్గనైజర్లను ఉద్యోగులుగా కాకుండా ఏజెంట్లుగా చూపిస్తూ... జీతభత్యాలులేదు.పి ఎఫ్ ఇ ఎస్ఐ వంటి సౌకర్యాలను ఇవ్వడం లేదు. ఆర్గనైజర్ల సమస్యలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నిపుణులు ! అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిపికనీసం 30 ప్రధాన విత్తన కంపెనీలు పనిచేస్తున్నాయి.ది కేవలం మేజర్ కంపెనీలు మాత్రమే .చిన్న, మధ్య తరహా, డిస్ట్రిబ్యూటర్లు కలిపితే 100--200 వరకు కంపెనీలు / సంస్థలు కాంట్రాక్ట్ ఫార్మింగ్‌లో భాగం . తెలంగాణలోనే ఆర్గనైజర్లు 15,000ఆర్గనైజర్లు పనిచేస్తున్న పుటికీ వారి సంఖ్యపై ప్రభుత్వానికి స్పష్టమైన డేటా లేదు. ఈ ఆర్గనైజర్లలో:చాలా మంది రిజిస్టర్ కాలేదు .అధికారిక డేటాలో ఉండరు. ప్రభుత్వం కూడాబోగస్ ఆర్గనైజర్లు”పై కట్టడి చేయాలని చూస్తోంది .తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విత్తన కంపెనీల కోసం పనిచేస్తున్న వేలాది ఆర్గనైజర్లు నేడు అనిశ్చితిలో జీవిస్తున్నారు. రైతులను కంపెనీలతో కలిపే ప్రధాన కడియంగా ఉన్నప్పటికీవారి హక్కులు మాత్రం ప్రశ్నార్థకంగా మారాయి.ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో హైబ్రిడ్ విత్తనాల సాగు విస్తృతంగా జరుగుతోంది. ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో కూడా విత్తన కంపెనీల కార్యకలాపాలు విస్తరించాయి.ఈ ప్రాంతాల్లో కంపెనీలు గ్రామాల వారీగా ఆర్గనైజర్లను నియమించి... రైతులతో కాంట్రాక్ట్ ఫార్మింగ్ నిర్వహిస్తున్నాయి.

### రెండు రాష్ట్రాల్లో ఒకే విధంగా సమస్యలు

ఉద్యోగ హోదా లేకపోవడం,చాలా కంపెనీలు ఆర్గనైజర్లను అధికారిక ఉద్యోగులుగా గుర్తించకుండా “ఏజెంట్లు”గా చూపిస్తున్నాయి. జీతం లేక కమిషన్ మాత్రమే,ఎకరం లేదా క్వింటాల్ మీద కమిషన్ ఆధారంగా ఆదాయం... పంట ఫెయిల్ అయితే ఆదాయం సున్నా.

### ప్రమాదాల్లో సహాయం లేదు:

ఫీల్డ్ డ్యూటీ సమయంలో ప్రమాదాలు జరిగినా... ఇన్సూరెన్స్ లేదా కంపెనీ సహాయం అందడం లేదు. చట్టపరమైన రక్షణ లేకపోవడం:ఉద్యోగిగా గుర్తింపు లేకపోవడం వల్లవంటి చట్టాల ప్రయోజనాలు అందడం లేదు.తులను తీసుకురావాలి... పంట బాగోలేకపోతే మాపైనే నింద... జీతం లేదు... ప్రమాదం జరిగితే ఎవ్వరూ పట్టించుకోరు” అని ఒక ఆర్గనైజర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రమే ఇది చూస్తే:కాంట్రాక్ట్ ఫార్మింగ్ విస్తృతి ఎంత ఉందో అర్థమవుతుందిసుమారు 3.2 లక్షల విత్తన రైతులు ఉన్నారు .

### బాధ్యతలు ఎక్కువ... హక్కులు తక్కువ

రైతులను తీసుకురావాలి... పంట బాగోలేకపోతే మాపైనే నింద... జీతం లేదు... ప్రమాదం జరిగితే ఎవ్వరూ పట్టించుకోరు” అని ఒక ఆర్గనైజర్ ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రాష్ట్రాల్లో కూడా కాంట్రాక్ట్ ఫార్మింగ్ వ్యవస్థ పెరుగుతున్న నేపథ్యంలో... ఆర్గనైజర్ల హక్కులపై స్పష్టమైన విధానాలు అవసరం ఉందని డిమాండ్ పెరుగుతోంది.రైతు -- కంపెనీ మధ్య కీలకమైన కడియంగా ఉన్న ఆర్గనైజర్లకుబాధ్యతలు ఎక్కువ... హక్కులు తక్కువ” అనే పరిస్థితి కొనసాగుతోంది.ఇది వెంటనే మారాల్సిన అవసరం ఉందని అందరూ అభిప్రాయపడుతున్నారు.ర్గనైజర్లు కూడా మా లాగే బాధపడుతున్నారు... కంపెనీలు బాధ్యత తీసుకోవాలి” అని రైతులు అంటున్నారు. నిపుణుల అభిప్రాయం:వ్యవసాయ నిపుణులు చెబుతున్నది ఏమిటంటే:ఆర్గనైజర్లకు రాతపూర్వక ఉద్యోగ ఒప్పందం ఇవ్వాలి కనీస జీతం o ఇన్సూరెన్స్ తప్పనిసరి చేయాలిప్రభుత్వ పర్యవేక్షణ పెంచాలి.

### ఆర్గనైజర్ల పనులు

కంపెనీలు ఆర్గనైజర్స్‌ను నియమించుకోవచ్చుసాధారణంగా వీరి పనులు రైతులను సంప్రదించడం,ఈయన/ఆమె కేవలం సమన్వయ కర్త మాత్రమే కంపెనీ తరఫున చట్టపరమైన ఒప్పందాలు స్వయంగా చేయుటకు హక్కు లేదు.ఒప్పందాలు కుదిర్చడం,సాగు పర్యవేక్షణ,పంట సేకరణలో సహాయం. రైతు మోసపోతే కంపెనీ బాధ్యత తప్పించుకోవచ్చు, పంట వచ్చిన తర్వాత కంపెనీ కొనకుండా తప్పించుకోవడం,ఇద్దరి మధ్య ఇరుక్కు పోతున్నారు.

### గ్రౌండ్ స్టోరీ-1 (ఖమ్మం జిల్లా, తెలంగాణ)

ఒక ప్రైవేట్ విత్తన కంపెనీకి ఆర్గనైజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి... రైతుల వద్ద నుండి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు.కుటుంబ పరిస్థితి:భార్య, ఇద్దరు చిన్న పిల్లలుకంపెనీ నుండి ఎలాంటి అధికారిక సహాయం లేదుగ్రామస్థులు, రైతులే సహాయం చేశారు కారణం:ఆర్గనైజర్‌కు అధికారిక ఉద్యోగ ఒప్పందం లేకపోవడం(గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్):ఒక ఆర్గనైజర్... సాగు పర్యవేక్షణలో ఉండగా ఆరోగ్య సమస్యతో మృతి చెందాడు.కుటుంబం చెబుతున్నది:“కంపెనీకి ఎన్నో ఏళ్లు పని చేశాడు... కానీ మరణించిన తర్వాత ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు” కారణం:ఇన్సూరెన్స్ లేదు.

### రాతపూర్వక ఒప్పందం లేదు.

వరంగల్ ప్రాంతం:
ఒక యువ ఆర్గనైజర్... టార్గెట్స్ ఒత్తిడిలో రోజూ ఫీల్డ్ తిరుగుతూ ప్రమాదానికి గురై మరణించాడు. కుటుంబం:అప్పులు,పిల్లల చదువు ఆగిపోవడం, కంపెనీ స్పందన:“అతను మా ఉద్యోగి కాదు... కమిషన్ ఏజెంట్ మాత్రమే” చట్టపరమైన కోణం:ఉద్యోగిగా గుర్తింపు ఉంటేప్రకారం పరిహారం లభిస్తుంది. కానీ:రిజిస్టర్ కాని ఆర్గనైజర్లకుఈ చట్టాల రక్షణ అందడం లేదు.కనీస ఇన్సూరెన్స్ తప్పనిసరి చేయాలి

### కంపెనీలపై బాధ్యత నిర్ధారించాలి


రైతుల స్పందన::మా దగ్గరకు వచ్చి పని చేసే వాళ్లు... వాళ్ల కుటుంబాలు ఇంత కష్టాల్లో పడటం బాధాకరం” అని రైతులు అంటున్నారు.విత్తన కంపెనీల వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్గనైజర్లు...రిజిస్ట్రేషన్ లేకపోవడం వల్లప్రమాదం జరిగితే కుటుంబాలు అనాథలవుతున్నాయి.

### ఆర్గనైజర్లపై సమగ్ర సర్వే

తెలుగు రాష్ట్రాల్లో వందలాది విత్తన కంపెనీలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పటికీ, వాటి పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందుబాటులో లేవని సమాచారం. ఈ రంగంలో వేలాది ఆర్గనైజర్లు (సమాఖ్య ప్రతినిధులు) రైతులతో నేరుగా పనిచేస్తూ విత్తనాల సరఫరా, ప్రచారం నిర్వహిస్తున్నారు.అయితే, ఈ కంపెనీల సంఖ్య, వాటి కార్యకలాపాల పరిధి, అలాగే ఆర్గనైజర్ల వివరాలపై సరైన డేటాబేస్ లేకపోవడం గమనార్హం. దీని వల్ల విత్తనాల నాణ్యత నియంత్రణ, అక్రమ వ్యాపారాల నిరోధం వంటి అంశాల్లో ప్రభుత్వానికి సవాళ్లు ఎదురవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, విత్తన కంపెనీలు,ఆర్గనైజర్లపై సమగ్ర సర్వే నిర్వహించి, కచ్చితమైన డేటా సేకరణ చేపట్టాల్సిన అవసరం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు సూచిస్తున్నారు.సంబంధిత శాఖలకు సరైన డేటా లేకపోవడం, నమోదు కాని విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు అధిక సంఖ్యలో ఉండటం వల్ల పర్యవేక్షణ కష్టంగా మారుతోంది. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం పెరుగుతోంది.నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయడంతో పాటు, అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, విత్తన రంగంపై సమగ్ర సమాచారం సేకరణ అత్యవసరమని పేర్కొంటున్నారు.

# అమెరికా వల్లే చర్చలు విఫలం

- ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్




**టీ మీడియా,ఏప్రిల్12, ఢిల్లీ బ్యూరో :** పశ్చిమాసియా వివాదాన్ని పరిష్కరించడమే లక్ష్యంగా జరిగిన చర్చల్లో ఇరాన్ నమ్మకాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్ ఆరోపించారు. యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికాతో చర్చలు విఫలం కావడానికి అగ్రరాజ్యమే కారణమని వ్యాఖ్యానించారు. 21 గంటల పాటు జరిగిన చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు అందించిందనప్పటికీ, అమెరికన్లు తమ నమ్మకాన్ని పొందలేకపోయారని ఎక్స్ వేదికగా తెలిపారు.ఇదిలా ఉండగా, అగ్రరాజ్యంతో చర్చలకు ఇరాన్ తరఫున ఘాలిబఫ్‌తో పాటు, ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహించారు. అయితే, శాంతి చర్చలకు వేదికగా నిలిచిన పాకిస్థాన్‌కు ఘాలిబఫ్? అభినందనలు తెలిపారు. అలాగే సుదీర్ఘంగా జరిగిన చర్చల్లో అవిశ్రాంతంగా కృషి చేసిన తన బృందాన్ని కూడా ఆయన అభినందించారు. కాగా, పాకిస్థాన్ వేదికగా ఇరాన్- అమెరికాల మధ్య నిర్వహించిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. చర్చలను అర్ధంతరంగా ముగించి జేడీ వాన్స్ బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది. 21 గంటలు నిరంతాయంగా ఇరాన్‌తో సాగిన చర్చల్లో ఇరుదేశాల మధ్య ఎలాంటి ఒప్పందం జరగలేదని జేడీ వాన్స్ పేర్కొన్నారు. అయితే, ఆ 21 గంటలు అనేక కీలకమైన విషయాలపై చర్చించినట్లు ఆయన వెల్లడించారు. ఒప్పందానికి అనుకూలంగా తాము షరతులు విధించామని, కానీ వాటిని ఇరాన్ ప్రతినిధులు అంగీకరించలేదని వాన్స్ పేర్కొన్నారు. మరోవైపు, యుద్ధ ముగింపు కోసం జరిగిన ఈ చర్చల్లో అమెరికా అర్థం లేని డిమాండ్లు చేసిందని ఇరాన్ ఆరోపించింది. అమెరికాతో చర్చల అనంతరం ఇరాన్ విదేశాంగ శాఖ స్పందించింది. అమెరికా మితిమీరిన డిమాండ్ల వల్ల ఒప్పందానికి రాలేకపోయామని స్పష్టం చేసింది. చర్చల సందర్భంగా వివాదాస్పద అంశాలు లేవనెత్తారని, హార్మూజ్ జలసంధి, అణు హక్కుల వంటి వివాదాస్పద అంశాలు ప్రస్తావించారని ఇరాన్ వ్యాఖ్యానించింది.

### యుద్ధం కారణంగా 3,375 మంది ప్రాణాలు కోల్పోయారు!

మరోవైపు, అమెరికా, ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో సంభవించిన మరణాల సంఖ్యను ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటివరకు 3,375 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ ఫోరెన్సిక్ విభాగం వెల్లడించింది. ఈ మేరకు మరణాల వివరాలను ఇరాన్ ఫోరెన్సిక్ మెడిసిన్ ఆర్గనైజేషన్ అధినేత అబ్బాస్ మస్జెదీ అరానీ అక్కడి మీడియాకు చెప్పారు. ఫోరెన్సిక్ అధికారులు ఇప్పటివరకు 3 వేల 375 మృతదేహాలను గుర్తించినట్లు వెల్లడించారు.మృతుల్లో 2,875 మంది పురుషులు, దాదాపు 500 మంది మహిళలు ఉన్నట్లు అరానీ తెలిపారు. యుద్ధం వల్ల తమ దేశంలో భారీగా ప్రాణనష్టం సంభవించిందన్నారు. దాడుల తీవ్రత దృష్ట్యా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఇరాన్ వైఖరి వల్లే చర్చలు బెడిసికొట్టాయి



### హర్మూజ్ జలసంధిని దిగ్బంధం చేయాలి : ట్రంప్

**టీ మీడియా,ఏప్రిల్12, ఢిల్లీ బ్యూరో :** పాకిస్థాన్ వేదికగా ఇరాన్‌తో జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే విఫలమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలను అడ్డుకునేలా తక్షణమే సముద్ర దిగ్బంధనాన్ని ప్రారంభించాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించారు. ఈ కీలక జలమార్గంపై వ్యూహాత్మక నియంత్రణ సాధించడం ద్వారా, ఇరాన్ ఆర్థిక వనరులను, వారికున్న ప్రధాన బలాన్ని పూర్తిగా దెబ్బతీయాలని ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాదళానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. అవసరమైతే వాటిని నిలిపివేయాలని యూఎస్ నేవీని ఆదేశించినట్లు ట్రంప్ తన ‘ట్రూత్ సోషల్’ పోస్ట్‌లో పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన టోల్ చెల్లించే ఎవరికీ సముద్రాలపై సురక్షితమైన ప్రయాణం ఉండబోదని ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ఇరాన్ మాట ఇచ్చింది: ట్రంప్ హర్మూజ్ జలసంధిని తెరుస్తామని మాటిచ్చిన ఇరాన్, ఉద్దేశపూర్వకంగానే ఆ మాట తప్పిందని డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఇరాన్ చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇరాన్ ప్రతిష్ఠ ఇప్పటికే మంటగలిసిందని, అంతర్జాతీయ చట్టాలను వారు ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ అంతర్జాతీయ జలమార్గాన్ని అత్యంత వేగంగా తెరవాలని వార్నింగ్ ఇచ్చారు. సరైన సమయంలో ఇరాన్ పని పట్టడానికి అమెరికా సిద్ధంగా ఉందని ట్రంప్ హెచ్చరించారు.

శాంతి చర్చలు విఫలం కావడానికి ఇరాన్ అణు ఆశయాలే ప్రధాన కారణం : ట్రంప్ ఈ యుద్ధాన్ని ముగించేందుకు చేసిన శాంతి చర్చలు విఫలం కావడానికి ఇరాన్ అణు ఆశయాలే ప్రధాన కారణమని ట్రంప్ మండిపడ్డారు. ఇస్లామాబాద్ చర్చల్లో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరినా అణు కార్యక్రమాన్ని విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేకపోవడం వల్లే ఒప్పందం కుదరలేదని ట్రంప్ వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్ చేతికి అణ్వాయుధాలు చిక్కనివ్వనని ట్రంప్ తేల్చిచెప్పారు. ప్రమాదకరమైన వ్యక్తుల చేతుల్లో అణుశక్తి ఉండటానికి అంగీకరించలేమన్నారు.

పాకిస్థాన్ నాయకత్వంపై ట్రంప్

మిగతా 3లో..

### ఫలితాన్ని డిసైడ్ చేసే స్థానాల

# గెలుపెవరిదో..?



### బంగాల్ ఎన్నికల్లో కీలకంగా మారిన 65- 70 సీట్లు

**టీ మీడియా,ఏప్రిల్12, కోల్‌కతా :** బంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికీ, ఎన్నికల ఫలితాన్ని 65 నుంచి 70 సీట్లే డిసైడ్ చేయనున్నాయి. 2021 ఎన్నికల్లో అతి స్వల్ప ఆధిక్యాలు వచ్చిన స్థానాలు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారీగా ఓటర్ల పేర్ల తొలగింపు జరిగిన సీట్లు అత్యంత కీలకంగా మారనున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు అనేది 11 జిల్లాల్లోని ఈ 70 స్థానాలే నిర్ణయించనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ పోటీచేసే భవానీపుర్, బీజేపీ కీలక నేత సువేందు అధికారి పోటీచేసే నందిగ్రామ్ కూడా ఈ సీట్ల జాబితాలో ఉన్నాయి. 2021 పోల్స్‌లో ఈ 70 సీట్లలో అభ్యర్థులు 1,000 నుంచి 8,000 ఓట్ల స్వల్ప తేడాతో అతి కష్టం మీద గెలిచారు. చివరకు 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈ అసెంబ్లీ సీట్లలో ఓట్ల ఆధిక్యం సగటున 8,000 నుంచి 15,000 ఓట్లకే పరిమితమైంది. తాజాగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈ స్థానాల్లో గత ఎన్నికల మెజారిటీ ఓట్లను మించిన రేంజులో ఓటర్ల పేర్లు డిలీట్ అయ్యాయి. ఈ నేపథ్యంలో కీలకమైన 65 నుంచి 70 సీట్లలో ఎలాంటి ఫలితాలు వస్తాయి? అత్యధికంగా ఓటర్ల పేర్లు గల్లంతైన స్థానాలేవి? ఈ పరిణామాలు టీఎంసీ, బీజేపీలలో ఎవరికి కలిసొస్తాయి? ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఆ సీట్లలో బీజేపీ జం టీఎంసీ

2021 బంగాల్ ఎన్నికల్లో టీఎంసీ 213 అసెంబ్లీ సీట్లు సాధించి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. బీజేపీ 77 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో టీఎంసీ అంతకంటే ఎక్కువ సీ ట్ల న ు సాధిస్తుందని సీఎం మమతా బెనర్జీ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బీజేపీ 170కిపైగా సీట్లను సాధిస్తుందని పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమాగా చెబుతున్నారు. 2021 ఎన్నికల్లో స్వల్ప తేడాతో అభ్యర్థులు గెల్చిన సీట్లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు భారీగా జరిగిన సీట్లపై ఈ రెండు పార్టీలు ప్రత్యేక ఫోకస్ పెడుతున్నాయి. సర్వశక్తులతో ఆయాచోట్ల హోరాహోరీగా తలపడుతున్నాయి. ఉత్తర 24 పరగణాలలోని మతువా ప్రాంతం, మైనారిటీలు అధికంగా ఉన్న ముర్షిదాబాద్, మాల్దా వంటి ప్రాంతాల్లోని అసెంబ్లీ సీట్లలో రసవత్తర పోరు జరుగుతోంది.

### 27.16 లక్షల ఓటర్ల పేర్ల తొలగింపు

ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఏప్రిల్ 7 వరకు బంగాల్ రాష్ట్రవ్యాప్తంగా 90.83 లక్షలకుపైగా ఓటర్ల పేర్లను తొలగించారు. ఇది 2025 అక్టోబర్‌లో ఎన్నికల సంఘం గుర్తించిన ఓటర్లలో దాదాపు 11.85 శాతానికి సమానం. వీటిలో దాదాపు 27.16 లక్షల ఓటర్ల పేర్ల తొలగింపులు కేవలం అడ్ జుడికేషన్ (న్యాయ పరిశీలన) కేటగిరీ నుంచే వచ్చాయి. అనుమానాస్పదంగా ఉన్న, సరైన పత్రాలు లేని దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లను అడ్ జుడికేషన్ అనే ప్రత్యేక కేటగిరీ కింద ఉంచారు. న్యాయ అధికారులు ఈ 60 లక్షల మంది దరఖాస్తులను, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. న్యాయ పరిశీలన పూర్తయిన తర్వాత, సుమారు 32.68 లక్షల మందిని అర్హులైన ఓటర్లుగా గుర్తించి ఓటర్ల జాబితాలో కొనసాగించారు. కానీ, మిగిలిన 27.16 లక్షల మంది ఓటర్ల పత్రాలు చెల్లుబాటు కాకపోవడంతో లేదా అనర్హులుగా తేలడంతో వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు.

### ఎస్ఐఆర్‌తో ప్రభావితమైన 70 సీట్లు

ఓటర్ల పేర్ల తొలగింపుల్లో ఎక్కువ భాగం బంగాల్‌లోని 11 జిల్లాల్లో ఉన్న 70 అసెంబ్లీ స్థానాల పరిధిలో జరిగినట్లు తెలుస్తోంది. వీటిలో 25 స్థానాలు కోల్‌కతా మహానగరం, దాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర 24 పరగణాలు, హావ్?డా, హుగ్లీ జిల్లాల పరిధిలోనే ఉండటం గమనార్హం. మిగిలిన అసెంబ్లీ స్థానాలు ముర్షిదాబాద్, మాల్దా, బంకురా, పురూలియా జిల్లాలతో పాటు రెండు బర్ధమాన్ జిల్లాలు, రెండు మేదినీపుర్ జిల్లాల పరిధిలో ఉన్నాయి. ఒక్క ఉత్తర 24 పరగణాల జిల్లాలోనే 13 సీట్లు, ముర్షిదాబాద్ జిల్లాలో 10 సీట్లు, బంకురా, పురూలియా జిల్లాల్లో 9 సీట్లు, హావ్?ఢా, హుగ్లీ జిల్లాల్లో 8 సీట్లు, రెండు మేదినీపుర్, రెండు బర్ధమాన్ జిల్లాల్లో మరో 8 సీట్లు ఉన్నాయి.

### 2021లో స్వల్ప తేడాతో వచ్చిన ఫలితాలివీ!

2021 అసెంబ్లీ ఎన్నికల్లో 8,000లోపు ఓట్ల తేడాతో ఫలితాన్ని నిర్ణయించిన 57 స్థానాల్లో 29 టీఎంసీ, 28 బీజేపీ గెల్చుకున్నాయి.3,000లోపు ఓట్ల తేడాతో ఫలితాన్ని నిర్ణయించిన 19 సీట్లలో బీజేపీ 12, టీఎంసీ 7 కైవసం చేసుకున్నాయి.పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీ స్థానాన్ని బీజేపీ కేవలం 679 ఓట్ల తేడాతో గెల్చుకుంది.
దంతన్ స్థానంలో 623 ఓట్ల తేడాతో, ఘటల్‌లో 966 ఓట్ల తేడాతో, బంకురాలో 1,468 ఓట్ల తేడాతో ఎన్నికల ఫలితం తేలింది.నందిగ్రామ్‌లో మమతా బెనర్జీపై సువేందు అధికారి 1,956 ఓట్ల తేడాతో గెలిచారు.భారీగా ఓటర్ల తొలగింపు- కీలక జిల్లాలు, స్థానాల్లో ఎంతెంత?

టీఎంసీ అత్యంత బలంగా ఉన్న జిల్లా ముర్షిదాబాద్. ఇక్కడ అత్యధికంగా 4.55 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. ఇంతకుముందు జరిగిన తొలగింపులనూ కలుపుకుంటే, ఈ జిల్లాలోని ఓటర్ల సంఖ్య దాదాపు 7.49 లక్షల మేర తగ్గిపోయింది.ఉత్తర 24 పరగణాల జిల్లాలో రెండు విడతల్లో కలుపుకొని 12.6 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఈ జిల్లాలో న్యాయ పరిశీలన జాబితాలో ఉంచిన పేర్లలో 55 శాతానికిపైగా తొలగింపునకు గురయ్యాయి.నదియా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా న్యాయ పరిశీలన జాబితాలో ఉంచిన పేర్లలో దాదాపు 78 శాతం తొలగింపునకు గురయ్యాయి.మాల్దా జిల్లాలో 4.59 లక్షల ఓటర్ల పేర్లు తొలగిపోయాయి.దక్షిణ 24 పరగణాల

మిగతా 3లో..

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీ

- **విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేతలతో డిప్యూటీ సీఎం**



**టీ మీడియా,ఏప్రిల్12,హైదరాబాద్ బ్యూరో:**
విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ అధికారులతో కమిటీ వేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని ప్రజాభవన్ లో విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు వారి సమస్యలపై డిప్యూటీ సీఎంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విద్యుత్ డిస్కములను ప్రైవేటు పరం చేస్తారన్న ప్రచారం జరుగుతుందని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ డిస్కములను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరించమని ఈ విషయాన్ని నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని, అసత్య ప్రచారాలను ఖండించాలని సూచించారు. ఇంధన శాఖ దీర్ఘకాలం కొనసాగాలని అందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. విద్యుత్ సంస్థలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉద్యోగుల జేఏసీ, అధికారులపై ఉందని తెలిపారు. 1912 కు వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కారం చేసి మెరుగైన సేవలకు విద్యుత్ సంస్థలు చిరునామాగా నిలవాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఉద్యోగుల సమస్యలు ఇతర అంశాలు విని పరిష్కరించేందుకు ఉద్యోగ సంఘాలకు ప్రతినెల ఒక గంట పాటు సమయం ఇచ్చేలా విద్యుత్ సంస్థల ఉన్నత అధికారులను ఆదేశిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. మూడవ డిస్కం ఏర్పాటు ఉద్యోగుల సర్దుబాటు, 2026 జూతీషి, 2004 వరకు నియామకమైన వారికి పాత పెన్షన్స్ స్కీమ్ అమలు, రెగ్యులర్ ప్రమోషన్స్, రిక్రూట్మెంట్స్, ఆర్టిజన్ సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు, కో కన్వీనర్ బీసీ రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, సదానందం, స్వామి, రమేష్, అశోక్, సుధాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, దయానంద్, శివశంకర్, జనప్రియ, మల్లయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం తీసుకునేందుకు అష్టకష్టాలు

- **సాంకేతిక సమస్యలతో జనం పడిగాపులు**




**టీ మీడియా,ఏప్రిల్12,హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం మూడు నెలల పంపిణీ ప్రక్రియలో పలు సాంకేతిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి కార్డుదారులు చౌక ధరల దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్న ఉదయం నుంచే బియ్యం తీసుకునేందుకు అల్లాడిపోతున్నారు. డీలర్లు జనం తాకిడి తట్టుకోలేక టోకెన్లు జారీ చేసి రోజూ 40 నుంచి 50 మందికి మాత్రమే ఇస్తున్నారు. చాలా మంది రోజుల తరబడి రేషన్ షాపులకు తిరుగుతూ బియ్యం దొరక్క తీవ్ర నిరుత్సాహంతో వెనుదిరిగి ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

**బియ్యం దొరకవనే భయంతో**
రాష్ట్రంలో ఛౌక ధరల దుకాణాల్లో రేషన్ బియ్యం తీసుకోవడం కార్డుదారులకు ప్రహసనంలా మారింది. తరుచూ సర్వర్ మొరాయిస్తుండటం, నెట్‌వర్క్ సమస్యలతో సరఫరా ప్రక్రియ ఆలస్యమవడం ప్రజలకు పరీక్షపెడుతోంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు కలిపి రేషన్ బియ్యం ఒకేసారి అందజేస్తున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో చౌక ధరల దుకాణాల వద్ద కార్డుదారుల రద్దీ కనిపిస్తోంది. బియ్యం పంపిణీ ఈనెల మొత్తం కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ అధికరులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కార్డుదారులు బియ్యం దొరకవనే భయంతో భారీ స్థాయిలో క్యూ కడుతున్నారు.

**గంటలకొద్ది నిరీక్షణ**
బయో మెట్రిక్ వేలిముద్ర మూడుసార్లు తీసుకుని బియ్యం తూకం వేయాల్సి వస్తుండటంతో బాగా ఆలస్యం అవుతోంది. కొన్నిచోట్ల స్టాక్ లేదంటూ మూసివేస్తుండగా మరికొన్ని చోట్ల డీలర్లు ఒక్కపూట మాత్రమే దుకాణాలు తెరుస్తున్నారని కార్డుదారులు వాపోతున్నారు. పనులన్నీ మానుకుని గంటలకొద్దీ నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దుకాణాల మధ్య ఎగబడుతున్న జనం**
సన్న బియ్యం పంపిణీ పథకం కింద ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు కలిపి 18 కిలోల బియ్యం అందిస్తున్నారు. తెల్లవారుజామునే రేషన్ షాపుల వద్ద జనం ఎగబడుతున్నారు. కార్డుదారులను నియంత్రించేందుకు కొందరు డీలర్లు టోకెన్లు అందించి అందుకు అనుగుణంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కోసారి సాంకేతికంగా సర్వర్, నెట్‌వర్క్ సమస్యలు కార్డుదారుల సహనానికి పరీక్షపెడుతున్నాయి. కొందరికి వేలిముద్రలు సరిగా పడకపోవడం వల్ల చౌకధరల దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి



**టీ మీడియా ఏప్రిల్ 12, టేక్మాల్:**
సంగారెడ్డి పట్టణంలోని ఎల్ఎన్కన్వెన్షన్ హాల్‌లో టేక్మాల్ మండల సీనియర్ నాయకులు, మెదక్ జిల్లా ఆర్టిఏమెంబర్ మల్లారెడ్డి మనుమరాలు కీర్తి రెడ్డి వివాహ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వెంట టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలోనిమ్మ రమేష్ టేక్మాల్ మండల అధ్యక్షులుమానికిషన్ మాజీ మండల అధ్యక్షులుసంగమేశ్వర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కుసంగి గ్రామ సర్పంచ్అశిలి సాగర్ డీసీసీ కార్యదర్శిభక్తుల కిషోర్ టేక్మాల్ పట్టణ అధ్యక్షులువిట్టల్ గౌడ్, మానయ్య మండల సీనియర్ నాయకులు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకకు నియోజకవర్గ స్థాయి నుండి భారీగా నాయకులు, బంధుమిత్రులు తరలివచ్చి వధూవరులకు దీవెనలు అందజేశారు.

# కేజీబీవి విద్యార్థుల ప్రభంజనం

- **ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థినులు**

**టీ.మీడియా.ఏప్రిల్12. ముదిగొండ :**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవి) 2025-2026 విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.

**అద్భుతమైన ఉత్తీర్ణత శాతం**
కళాశాలలో మొత్తం 118 మంది విద్యార్థినులు ఉండగా, 84.7 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరం:లి 57 మంది విద్యార్థినులకు గాను 54 మంది ఉత్తీర్ణులై 93 శాతం ఫలితాలను నమోదు చేశారు. మొదటి సంవత్సరం:లి 61 మంది విద్యార్థినులకు గాను 46 మంది ఉత్తీర్ణత (75 శాతం) సాధించారు.
ముఖ్యంగా రెండవ సంవత్సరం బైపీసీ విభాగంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.




**మెరిసిన ఆణిముత్యాలు**
ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో డి. స్నేహ (975/1000) మరియు డి. శ్రావణి (972/1000) అత్యుత్తమ మార్కులతో కళాశాల కీర్తిని చాటారు. ఇతర టాపర్ల వివరాలు ఇలా ఉన్నాయి: రెండవ సంవత్సరం బైపీసీ పి. యామిని (869), టి. నవిక (858),మొదటి సంవత్సరం ఎంపీసీ: జి. శిరీష (433/470), జె. రేణుక (407/470),మొదటి సంవత్సరం బైపీసీ ఎం. పూజిత (356/440), ఎస్.కె. నజ్మా (336/440) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర మాట్లాడుతూ, విద్యార్థినుల కష్టం మరియు ఉపాధ్యాయుల కృషి వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థినులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

# పార్కుపరిసరాల అపరిశుభ్రశీ స్పందించిన చైర్మన్



**టీ మీడియా, ఏప్రిల్ 12,పెబ్బేరు:**
ఆదివారం పెబ్బేరు ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ పార్కు ఆవరణలో పిచ్చి మొక్కలు అపరిచిశుభ్రంగా చెత్త చెదారంతో పేరుకుపోయి ఉండటంతో మాజీ మార్కెట్ డైరెక్టర్ టి రాములు ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు ప్రస్తుతం తాను అందుబాటులో లేకపోయినప్పటికీ చైర్మన్ చరవాణి ద్వారా తక్షణమే స్పందించారు మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి పార్కును యుద్ధప్రాతీ పదికన శుభ్రం చేయాలని ఆదేశించారు చైర్మన్ సూచనల మేరకు మాజీ డైరెక్టర్ టి రాములు స్వయంగా అక్కడి పనులను పర్యవేక్షిస్తూ సిబ్బందితో కలిసి పార్కును శుభ్రంగా చేయించారు ప్రజా సమస్యలపై ముఖ్యంగా మహానీయుల జయంతి కార్యక్రమాల పట్ల ఇంత వేగంగా స్పందించినందుకు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కు అలాగే సహకరించిన మున్సిపల్ కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ముగిసిన అవిష్కార్ వేడుకలు




**టీ మీడియా ,ఏప్రిల్ 12, కొణిజర్ల :**
విజయ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన "అవిష్కార్ 2026" జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు , సాంస్కృతిక మహోత్సవం శనివారం సాయంత్రం తో ఘనంగా ముగిసింది. కార్యక్రమం రెండవ రోజు విశేషంగా సాగి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకవిత పారుపల్లి ఎర్ర హాజరై కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ప్రత్యేక ఆకర్షణగా సినిమా బృందం పాల్గొనడం, అలాగే సంగీత బృందం లైవ్ ప్రదర్శనలు ఇవ్వడం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సాంకేతిక పోటీలు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు విజయవంతంగా నిర్వహించబడగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం ముగింపులో అకడమిక్, సాంకేతిక, క్రీడలు మరియు సాంస్కృతిక పోటీల్లో విజేతలు, రన్నర్స్‌కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీకవిత పారుపల్లి ఎర్ర మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ పరుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. తమ కాళ్లపై తాము నిలబడే దిశగా ఆలోచించాలని అన్నారు. ప్రిన్సిపాల్ వి. చిన్నయ్య ఈ కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. అయేషా తరుణం, డీన్ డా. డి. శ్రీనివాసరావు, ఏవో ఫరీద్ బాబా, పి. హరి ప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా , ఏప్రిల్ 12,మహబూబాబాద్ :**
మున్సిపాలిటీ పరిధిలో న్యూ కలెక్టర్ ఆఫీస్ కురవి రోడ్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కె.వి.ఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ బేకరీ ఽ బాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా నూతనంగా ఏర్పడినప్పటి నుంచి చాలా మార్పులు వస్తున్నాయి ఈ సందర్భంగా అన్ని సౌకర్యాలు ఒకే దగ్గర దొరకాలి అని ఉద్దేశంతోని కొత్త ఇంద్రారెడ్డి ఐస్ క్రీమ్ సెంటర్, బిర్యానీ సెంటర్, రెస్టారెంట్, బాంకెట్ హాల్ హాల్, బేకరీ సెంటర్లు ఏర్పాటు చేయడం మానుకోట ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. ఎమ్మెల్యే మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్స్ చిదిరాల అరుణ గ్యానేశ్వర్, దీలీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, గుగులోత్ రమేష్, మురళి, శ్రీకాంత్, మహేష్, ఐలయ్య, పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బీజేపీ

- **పోటు రంగారావుపై దేశద్రోహం కేసు తక్షణమే ఎత్తివేయాలి-సీపీఐ(ఎం)**

**టీ మీడియా,ఏప్రిల్12,సింగరేణి(కారేపల్లి):**
కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణచివేసే దుశ్చర్యలకు పాల్పడుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడాతూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై దేశద్రోహం కేసు నమోదు చేసి, ఈ నెల 22న కోర్టుకు హాజరు కావాలని ఎన్ఐఏ నోటీసు జారీ చేయడం ప్రశ్నించే స్వరాలను అణచివేయడమేనని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక, నిర్బంధ పాలన కొనసాగిస్తూ ప్రజల హక్కులపై మాట్లాడే ప్రతిపక్షాలు, ముఖ్యంగా వామపక్షాలపై కేసులు, జైలు నిర్బంధాలు పెడుతోందని ఆరోపించారు. ప్రజాపక్షాన నిలిచే అభ్యుదయవాదులు, కమ్యూనిస్టు, వామపక్ష నాయకులకు భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులు, పేదలకు అండగా నిలిచే వారిని మావోయిస్టుల పేరుతో లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వామపక్ష నాయకులను అర్బన్ నక్సలైట్లు గా చిత్రీకరిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. కేంద్రం తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతోందని, అందులో భాగంగానే మాస్‌లైన్ నేత పోటు రంగారావుపై అక్రమ కేసుతో నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. ఆ కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, భానోత్ బన్సీలాల్, ముక్కా సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, మద్దెల నాగయ్య, కేశగాని రామ్మూర్తి, దాసరి మల్లయ్య, రవి, శోభన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన కారేపల్లి కళాశాలలు

- **మైనార్టీ గురుకులం నూరు శాతం**



**టీ మీడియా, ఏప్రిల్12, (సింగరేణి)కారేపల్లి :**
ఇంటర్ ఫలితాలలో కారేపల్లిలోని ప్రభుత్వ, గురుకుల కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటాయి. తెలంగాణ ఇంటర్ బోర్డు ఆదివారం విడుదల చేసిన ఫలితాలలో మైనార్టీ గురుకుల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఎంపీసీలో ఎస్కె.హసీనా 986/100, బైపీసీలో ఇస్లావత్ వెన్నెల 985/1000, ప్రథమ సంవత్సర ఎంపీసీలో సీహెచ్.నవీన 462/470, బైపీసీలో ఎస్.కె. అస్మ 435/440 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సావిత్రి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ఎంపీసీలో ఎం. సాత్విక 450/470, ఎంపీహెచ్‌డబ్ల్యూలో బీ.సంజన 476/500, ద్వితీయ సంవత్సర ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఎస్.సాత్విక 947/100 మార్కులు సాధించి టాఫర్స్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ విజయకుమారి తెలిపారు. తెలంగాణ మోడల్ కళాశాలలో ప్రథమ సంవత్సర ఎంపీసీలో వెంకటేశ్ 458/470, మేఘన, జై.వైష్ణవి ప్రియ లు 455/470, ద్వితీయ ఎంపీసీలో కే.జ్యోత్స్న 973/1000, ఈ.గీతిక 962/1000 సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. గాంధీపురం గిరిజన బాలుర గురుకులంలో 81 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ హరికృష్ణ తెలిపారు. ద్వితీయ బైపీసీలో 965/1000, ప్రథమ ఇంటర్ బైపీసీలో 430/440 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# బూత్ ఏజెంట్ల సమావేశం

- **నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



**టీ మీడియా ,ఏప్రిల్ 12 ,అశ్వరావుపేట :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ల సమీక్ష సమావేశం జరిగింది ఇటీవల నియమితులైన 184 మంది బూత్ ఏజెంట్లకు పార్టీ నూతన విధి విధానాల అమలు బాధ్యతలపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు ఈ సమావేశానికి జిల్లా టీపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవిప్రసన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన బాధ్యత ప్రతి బూత్ ఏజెంట్‌పై ఉందని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బూత్ ఏజెంట్లదేనని అన్నారు ఈ సమావేశంలో నాయకుల అభిప్రాయాలను కూడా సేకరించి పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలపై చర్చించారు.



# మృతురాలికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 12,పెబ్బేరు :**
ఆదివారం పెబ్బేరు పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుము పుల్లయ్య సతీమణి వెంకట నరసమ్మ మరణించడం పట్ల స్థానిక మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు హైదరాబాద్ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ లో ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి చైర్మన్ పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పుల్లయ్య కుమారుడు వేణు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కష్ట సమయం లో వేణు యాదవ్ కు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని మున్సిపల్ చైర్మన్ కోరుకున్నారు.

# డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **చింతూరు సిఐ గోపాలకృష్ణ**

**టీ.మీడియా,.ఏప్రిల్12, చింతూరు:**



పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం వీరాపురం, చిడుమురు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేసామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగేయువతనుఉద్దేశించి అవగాహన కల్పించారు. గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ మొబైల్ వాడకం పెరిగిన తర్వాత మహిళలను లొంగదీసుకోవటానికి, అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని వారిపట్ల అప్రమత్తమై పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చి తమను తాము రక్షించుకోవాలని వివరించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, వీరాపురం, చిడుమూరు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జలాశయంలో దూకి యువకుడు ఆత్మహత్య

**టి మీడియా ఏప్రిల్ 12 అమరచింత :**
వనపర్తి జిల్లా అమరచింత మండలం జూరాల ప్రాజెక్ట్ జలాశయంలో దూకి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ధరూర్ ఎస్సై నందీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. జడ్చర్ల కు చెందిన చాణక్య(26) హెటిరో ఫార్మాలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు 51వ గేటు వద్ద బ్యాక్ వాటర్ లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. 51వ గేటు వద్ద మృతుడి ద్విచక్ర వాహనాన్ని గుర్తించినట్లు చెప్పారు. ఆదివారం ధరూర్ ఎస్ఐ నందీకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక శాఖ సిబ్బంది, స్థానిక జాలర్ల సాయంతో జూరాల ప్రాజెక్టులో గాలింపు చర్యలు చేపట్టారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్‌ను ,టీఆర్ఎస్‌గా మార్పుపరిశీలిస్తాం

- మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్

**నిర్వహించిన కేటీఆర్**

**టీ మీడియా,ఏప్రిల్12, క్యాతనపల్లి :**
బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్పు గురించి పరిశీలిస్తామని బీఆర్?ఎస్? కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్?తెలిపారు. తమకు పొత్తులతో కలిసిరాదు, కుదరదుని కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్‌తో అసెంబ్లీ సీట్లు 179కి పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎంపీ స్థానాలు 28కి పెరుగుతాయన్నారు. ఇతర రాష్ట్రాల పార్టీలు వస్తానంటే కాదనలేం అని తెలిపారు. గతంలో తాము కూడా మహారాష్ట్రకు వెళ్లామని గుర్తు చేశారు.చరిత్రలో నిలిచిపోయేలా పాలించిన సీఎంలు : రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యం విపరీతంగా పెరిగిందని కేటీఆర్? పేర్కొన్నారు. మేధావులు అనుకున్న వాళ్లు ఇప్పుడు మాట్లాడటం లేదని అన్నారు. మళ్లీ తామ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులు అన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు రియల్ ఎస్టేట్ బాగుండేదని పేర్కొన్నారు. తమను అడిగి ఉంటే క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం వదులుకునే వాళ్లమని అన్నారు. నలుగురు సీఎంలు చరిత్రలో నిలిచిపోయేలా పాలించారని ప్రస్తావించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ గొప్ప సీఎంలుగా అభివర్ణించారు.

లోపాలను సరిదిద్దుకుంటాం



కాంగ్రెస్ అన్ని పథకాల అమలులో ఫెయిల్ అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు చిన్నచిన్న తప్పులు చేశామన్నారు. అప్పుడు ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెరిగిందని తెలిపారు. గతంలో జరిగిన తప్పులపై అధ్యయనం చేశామని పేర్కొన్నారు. ఆ లోపాలను సరిదిద్దుకుంటామని వెల్లడించారు. ఈసారి వచ్చేది బీఆర్ఎస్సే అని కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని పునరుద్ఘాటించారు.గతంలో మేం కొన్ని చిన్నచిన్న తప్పులు చేశాం. అప్పుడు ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెరిగింది. గతంలో జరిగిన తప్పులపై అధ్యయనం చేశాం. ఆలోపాలను సరిదిద్దుకుంటాం. ఈసారి వచ్చేది బీఆర్ఎస్సే. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు. బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్పు గురించి పరిశీలిస్తాం" – కేటీఆర్

తెలంగాణలో దోచుకో దాచుకో అనే తీరుతో ప్రభుత్వం నడుస్తోందని కేటీఆర్? ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం నుంచి మొదలు పెడితే మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార వర్గమంతా ఇదే పని మీద ఉన్నారని విమర్శించారు. నేడు మంచిర్యాల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్బంగా ఇటీవల మున్సిపల్? ఎన్నికల్లో విజయం సాధించిన క్యాతనపల్లి పాలకవర్గ సభ్యులను ఆయన సన్మానించారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ బీఆర్?ఎస్ ?– సీపీఐ కూటమి తరఫున గెలిచి కౌన్సిలర్లు ప్రజాస్వామ్యాన్ని గెలిపించాని పేర్కొన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం ఆరు గ్యారంటీలను గాలికొదిలేసిందని విమర్శల వర్షం కురిపించారు. సైట్? విజిట్? సర్టిఫికెట్? పేరిట సింగరేణి సంపదను దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## ఇరాన్ వైఖరి వల్లే చర్చలు బెడిసికొట్టాయి

ప్రశంసలు
ఇదే ప్రకటనలో పాకిస్థాన్ నాయకత్వంపై ట్రంప్ ప్రశంసలు కురిపించడం గమనార్హం. ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు సాధ్యపడేలా చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ నాయకత్వాన్ని ట్రంప్ కొనియాడారు. గతంలో భారత్–పాకిస్థాన్ మధ్య జరగాల్సిన ఒక భయంకరమైన యుద్ధాన్ని తాను ఆపానని, దాదాపు 3 నుంచి 5 కోట్ల మంది ప్రాణాలను కాపాడినందుకు పాక్ నేతలు తనకు పదే పదే కృతజ్ఞతలు చెబుతున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఇరాన్ నౌకలను దిగ్బంధించే అవకాశం!
అంతకుముందు ఇరాన్ నౌకలను దిగ్బంధించే అవకాశం ఉన్నట్లు చెబుతున్న ఓ మీడియా కథనాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫలితంగా ఇరాన్‌పై తదుపరి ప్రణాళికల గురించి ట్రంప్ పరోక్షంగా హింట్ ఇచ్చారా అని అంతర్జాతీయ మీడియా అనుమానం వ్యక్తం చేస్తోంది. ట్రంప్ షేర్ చేసిన వార్తా కథనం ప్రకారం 'ఇరాన్ అమెరికా డిమాండ్లకు లొంగకపోతే అధ్యక్షుడి వద్ద ఉన్న అస్త్రం నౌకాదళంతో దిగ్బంధనం చేయడమే. ఇరాన్ నౌకలను ఉన్న ప్రదేశం నుంచి కదలనీయకుండా చేయడం వల్ల చమురు ఎగుమతులపై ఆధారపడిన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుంది. టెహ్రాన్ నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దాని మిత్ర దేశాలైన చైనా, భారత్‌పైనా ఈ ప్రభావం పడుతుంది. వెనెజువెలా మాజీ అధ్యక్షుడు మదురోను అమెరికా నిర్బంధించడానికి ముందు కూడా ఇదే విధంగా ఆ దేశంలోని నౌకలను దిగ్బంధించారు. ఆ విజయవంతమైన ప్రణాళికను ట్రంప్ ఇరాన్‌పైనా అమలు చేసే అవకాశం ఉంది' అని మీడియా సంస్థ పేర్కొంది. దీనిని అమెరికా అధ్యక్షుడు ట్రంప్? పోస్ట్ చేశారు.

## దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శాంతి సస్పెన్షన్

**టీ మీడియా,ఏప్రిల్12 , అమరావతి బ్యూరో**



దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శాంతిపై సస్పెన్షన్ వేటుపడింది. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లుగా ఏసీబీ కేసు నమోదైన నేపథ్యంలో ఆమెను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు.ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సమాచారం మేరకు శాంతిపై ఈ నెల 6వ తేదీన కేసు నమోదు చేశారు. అనంతరం 7వ తేదీ ఉదయం శాంతికి సంబంధించిన ఆస్తులపై మూడు చోట్ల తనిఖీలు చేశారు. వీటిలో రూ.1.37 కోట్ల మేర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమెను అదే రోజు అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచగా.. ఈ నెల 21 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. అనంతరం విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు మించి కస్టడీలో ఉంటే వాళ్లను సస్పెండ్ చేయాలి. ఈ నేపథ్యంలోనే సహాయ కమిషనర్ శాంతిని సస్పెండ్ చేశారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 7 నుంచే అమలులోకి వచ్చాయని తెలిపారు.

## తుమ్మలపల్లి విద్యార్థికి రాష్ట్ర ర్యాంక్

- ద్వితీయ స్థానంతో ప్రతిభ చాటిన శివరాం కృష్ణ.

**టీ మీడియా ,ఏప్రిల్ 12, కొణిజర్ల :**




మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రామాలయం అయ్యగారు శేషగిరిరావు కుమారుడు శివరాం కృష్ణ తన ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెరిశాడు. గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అతను రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు.సాధారణ కుటుంబానికి చెందిన శివరాం కృష్ణ కష్టపడి చదివి ఈ విజయాన్ని సాధించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి కలిగి నిరంతర శ్రమతో ఉన్నత ఫలితాన్ని సాధించాడు.శివరాం కృష్ణ విజయంపై గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ అతన్ని అభినందించారు. అతని భవిష్యత్తు విద్యాభ్యాసం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విజయంతో తుమ్మలపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన శివరాం కృష్ణను పలువురు ప్రశంసిస్తున్నారు.

## ఇటర్మీడియట్ ఫలితాల్లో శ్రీనిధి విద్యార్థుల విజయ ప్రభంజనం

**టీ మీడియా,ఏప్రిల్12, మధిర:**



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో శ్రీనిధి జూనియర్ కళాశాలలి విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకుల ను సాధించడం జరిగినది అని శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ , ప్రిన్సిపాల్ టి రమేష్‌లి తెలిపినారు.
ఇంటర్ మొదటి సంవత్సరం..
ఎంపీసీ విభాగం నందు :
పి హర్షిత:.467/470.వీ రుత్విక్ శర్మ: 466/470.= కృతిక : 463/470.నీలం లావణ్య: 463/470.దీఅజూ౩ విభాగము నుండిలి
బుర్రి భవ్య : 432/440వీ ఉమామహేశ్వరి : 432/440. రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించడం జరిగింది. సీఈసీ విభాగమునందులి
వి జీవన్ సాగర్ 464/500.
షేక్ సిరాజ్ : 457/500.
సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగము నందు
పి నందిని : 994/1000.= ప్రణీత్ శర్మ: 993/1000.పి లాస్య : 989/1000.వి తేజ సాయి : 989/1000. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం జరిగినది.
సెకండ్ బైపిసి విభాగమునందులి
సిహెచ్ అనుష్క : 982/1000.షేక్ తైసిన్ కౌసర్ : 979/1000.
ఫస్ట్ ఇయర్ ఒకేషనల్ కోర్స్
కే త్రివేణి: 467/500.ఎస్ శ్రీలక్ష్మి: 464/500.ఎస్కే ఆసిఫ్: 457/500.వి లక్ష్మీ తిరుపతమ్మ: 449/5



## 1000కి 997 మార్కులు సాధించిన విద్యార్థిని

- స్టేట్ టాపర్‌గా నిలిచిన సాయి శ్రేష్ఠిత

**టీ మీడియా,ఏప్రిల్12, హనుమకొండ :**
ఇంటర్మీడియట్? ఫలితాలు విడుదలయ్యిన విషయం తెలిసిందే. ఈ ఫలితాలల్లో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో ఓరుగల్లు విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. హనుమకొండ జిల్లాకు చెందిన తీగల సాయి శ్రేష్ఠిత రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచింది. 1000 మార్కులకు గాను 997 మార్కులు సాధించి ఔరా అనిపించింది. ఎర్రగట్టు గుట్టలోని ఓ ప్రైవేట్ జూనియర్ కాలేజీలో చదువుకున్న ఈ విద్యార్థిని క్రమశిక్షణతో ప్రతిరోజూ సుమారు 15 గంటల పాటు పుస్తక పఠనం చేసినట్లు తెలిపింది. అధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని పేర్కొంది. విద్యార్థిని తల్లిదండ్రులు స్వీట్లు పంపిణీ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**తల్లిదండ్రులు సహకారంతోనే**
తాను ఇన్స్?పైర్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ చదివానని సాయి శ్రేష్ఠిత తెలిపింది. తన తల్లిదండ్రులు, కళాశాల సహకారంతో బాగా చదివి ఇంటర్మీడియట్?లో మంచి మార్కులు సాధించానని పేర్కొంది. మెయిన్స్?లోనూ మంచి పర్సంటైల్? వచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతానికి ఐఐటీ కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పింది. మంచి కళాశాలలో సీట్? వస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో యూపీఎస్సీకి ప్రిపేర్? అవుతానని పేర్కొంది.

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్

- మెరిట్ మార్కులతో పాస్!

**టీ మీడియా,ఏప్రిల్12, బోనకల్ :**



ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం.అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్–1లో 40, మ్యాథ్స్–2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# నిబంధన సవరణతో సాదాబైనామా పరిష్కారాలు

- తహసీల్దార్ నుంచి ఆర్డీవోకు అధికారం

**టీ మీడియా,ఏప్రిల్12,హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో భూ క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలన్న నిబంధనను సవరించడంతో తిరిగి సాదాబైనామాల పరిష్కారాలు తాజాగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో రైతులు తమ భూముల క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ విచారణాధికారిగా సాదాబైనామాల దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. 2020 అక్టోబరు–నవంబరులో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9 లక్షల మంది రైతుల నుంచి సాదాబైనామా సమస్యపై దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి.

**దరఖాస్తుల తిరస్కరణ**
వీటిని హైదరాబాద్?లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం ఆన్‌లైన్ ద్వారా ఆయా జిల్లా కలెక్టరేట్లకు బదలాయించింది. అయితే, 2023లో కొన్ని దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు తిరస్కరించారు. 2025లో భూ క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలన్న నిబంధన తీసుకొచ్చాక కూడా కొన్ని అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. కేవలం 7 వేల అప్లికేషన్ల పరిశీలన మాత్రమే పూర్తిచేశారు.నిబంధన సవరించడంతో మార్గం సుగమం : 2014 సంవత్సరానికి ముందు అమ్మిన భూమికి విక్రయదారులు ఇప్పుడు ప్రమాణ పత్రం ఇవ్వడానికి ముందుకు రాకపోవడంతో పలు జిల్లాల్లో అప్లికేషన్లను తిరస్కరించారు. అయితే, గత నెల రెవెన్యూ శాఖ నిబంధనలు సవరించడంతో సాదాబైనామాల భూములను పట్టా చేసుకోవడానికి మార్గం సుగమం చేసింది. ఇప్పుడు గతంలో



తిరస్కరించిన దరఖాస్తులను కూడా మళ్లీ పరిగణనలోకి తీసుకోవాలన్న విజ్ఞప్తులు జిల్లాల కలెక్టర్లకు వస్తున్నాయి.

**కీలకంగా విచారణ..**
గత ప్రభుత్వంలో జరిగిన సాదాబైనామాల క్రమబద్ధీకరణ సంబంధిత మండలాల తహసీల్దార్లు పూర్తిచేశారు. ప్రస్తుతం భూ భారతి చట్టం ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించే అధికారాలను ఆర్డీవోలకు కల్పించారు.తహసీల్దారు విచారణ చేసి నివేదిక పంపిస్తే వాటిని పరిశీలించి ఆర్డీవోలు భూ భారతి పోర్టల్లో భూ సమాచారం నమోదు చేసి నిజమైన హక్కుదారులకుల పట్టా చేస్తున్నారు.ప్రస్తుతం క్షేత్రస్థాయి విచారణలో తేలే విషయాలే కీలకంగా మారుతున్నాయి. ఇందుకోసం వాస్తవాలను తెలుసుకునేందుకు క్రమబద్ధీకరించాల్సిన భూముల సరిహద్దు రైతులకు తహసీల్దార్లు నోటీసులు జారీ చేస్తున్నారు.సాదాబైనామా రైతు సమర్పించే అఫిడవిట్ పూర్తి ఆధారాలతో ఉండటంతో పాటు 30 రోజుల పాటు అభ్యంతరాలేవీ రాకుంటే క్రమబద్ధీకరణ పని సులువుగా పూర్తవుతుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న మండలాల్లోని దరఖాస్తులను సైతం పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో తెల్లకాగితంపై రాసుకొని భూములు కొనుగోలు చేసినవారిలో తమ భూములు పట్టా కానున్నాయనే ఆశలు చిగురిస్తున్నాయి.నూతన నిబంధనలు ఇలా : ఉదాహరణకు చూస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలో 58,847 దరఖాస్తులను వివిధ కారణాలతో అధికారులు తిరస్కరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని మండలాల్లో సాదాబైనామాలకు గతంలో ఎలాంటి అవకాశం కల్పించలేదు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం మండలాల్లోని సాదాబైనామా అప్లికేషన్లను కూడా పరిశీలించనున్నారు.

**నెల రోజుల్లో అభ్యంతరాలు లేకుండా ఉంటే సరి :**
అక్టోబరు 2020లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసిన వాటితో పాటు రెవెన్యూ సదస్సుల్లో అందించిన దరఖాస్తులను అధికారులు పరిగణనలోకి తీసుకోనున్నారు. ఈ విషయాల్లో కొనుగోలుదారు తప్పనిసరిగా హాజరు కావాలి. తమ వద్ద ఉన్న సాక్ష్యాలు, డాక్యుమెంట్లతో పాటు హామీ పత్రం ఆర్డీవోకు అందించాలి. వాటిని క్షేత్రస్థాయిలో నిర్ధారించి నెలపాటు అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం ఎలాంటి ఫిర్యాదులు లేకుంటే సమస్య పరిష్కారం అవుతుంది.

**ఈ సారైనా కొర్రీలు లేకుండా**
ఇప్పటికైనా కొత్త నిబంధన మేరకు అర్జీలను అధికారులు త్వరితగతిన పరిశీలించి హక్కులు కల్పిస్తారా? కొర్రీలు పెట్టి నాన్చుతారా అనే సందేహాలు మాత్రం బాధితుల నుంచి వ్యక్తమవుతునే ఉన్నాయి.

## ఫలితాన్ని డిసైడ్ చేసే స్థానాల గెలుపెవరిదో..?

జిల్లాలో 10.91 లక్షలకుపైగా ఓటర్ల పేర్లను తొలగించారు.ఒక్క కోల్‌కతా పరిధిలోనే దాదాపు 6.97 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. కోల్‌కతా మహానగరం పరిధిలో 16 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అయితే కేవలం బెలెఘాట, భవానీపుర్ స్థానాల్లో మాత్రమే గత గెలుపు మెజారిటీ కంటే తక్కువగా ఓట్ల తొలగింపులు జరిగాయి. మిగతా అన్ని నియోజకవర్గాల్లో తొలగించిన ఓటర్ల పేర్ల సంఖ్యఅనేది గత ఎన్నికల గెలుపు మార్జిన్‌లను మించిపోయింది.బీజేపీ కీలక నేత, రాష్ట్ర విపక్ష నేత సువేందు అధికారి సిట్టింగ్ అసెంబ్లీ స్థానం నందిగ్రామ్‌లో 14,462 ఓటర్ల పేర్లను తొలగించారు. నందిగ్రామ్‌లో మమతా బెనర్జీపై సువేందు 1,956 ఓట్ల తేడాతో గెలిచారు. అంటే మమత ఓడిపోయిన ఓట్ల తేడా కంటే 7 రెట్లు ఎక్కువ ఓట్లు డిలీట్ అయ్యాయి.
టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ సిట్టింగ్ అసెంబ్లీ స్థానం భవానీపుర్‌లో న్యాయ పరిశీలనలో ఉంచిన 3,893 పేర్లు సహా మొత్తం 51,005 మంది ఓటర్ల పేర్లను తొలగించారు. 2021లో తొలుత ఈ స్థానం నుంచి టీఎంసీ అభ్యర్థి 29,000 ఓట్ల తేడాతో గెలిచారు. కొన్ని నెలలకే ఇక్కడ జరిగిన బైపోల్‌లో టీఎంసీ తరఫున మమతా బెనర్జీ పోటీ చేయగా దాదాపు 58,000 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇంచుమించుగా ఈ మెజారిటీ రేంజులోనే ఓట్ల తొలగింపులు జరగడం గమనార్హం.
కుల్టీ అసెంబ్లీ స్థానంలో దాదాపు 38,000 ఓటర్ల పేర్లను తొలగించారు. 2021లో ఇక్కడ గెలిచిన అభ్యర్థి సాధించిన మెజారిటీ కంటే ఇది 50 రెట్లు ఎక్కువ.
బోంగావ్ సౌత్‌లో అసెంబ్లీ స్థానంలో 2021లో బీజేపీ సుమారు 2,000 ఓట్ల తేడాతో గెలిచింది. ఈ స్థానంలో తాజాగా దాదాపు 7,000 ఓటర్ల పేర్లను తొలగించారు.
2021లో కళ్యాణి స్థానంలో బీజేపీ సుమారు 2,000 ఓట్ల తేడాతో గెలిచింది. ఈ స్థానంలో దాదాపు 9,000 ఓటర్ల పేర్లను తొలగించారు.
2021లో దిన్హాట అసెంబ్లీ స్థానంలో బీజేపీకి చెందిన నిసిత్ ప్రమణిక్, టీఎంసీకి చెందిన ఉదయన్ గుహాను కేవలం 57 ఓట్ల తేడాతో ఓడించారు. కొన్ని నెలల తర్వాత అక్కడ జరిగిన ఉప ఎన్నికలో ఉదయన్ గుహ ఏకంగా 1.64 లక్షల ఓట్ల మెజారిటీతో మళ్లీ గెలిచారు.

రాజకీయ సున్నితత్వం కలిగిన 44 స్థానాలు
బంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించిన న్యాయ పరిశీలన ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు కూడా ఈ విధమైన పరిస్థితే కనిపించింది. అప్పట్లో 111 అసెంబ్లీ స్థానాల్లో న్యాయ పరిశీలనలో ఉన్న ఓటర్ల పేర్ల సంఖ్య అనేది, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన మెజారిటీ ఓట్ల సంఖ్యను మించిపోయింది. ఎస్ఐఆర్ ఓటర్ల న్యాయ పరిశీలన ప్రక్రియ పూర్తయ్యాక కూడా, దాదాపు 120 అసెంబ్లీ స్థానాల్లో తొలగించిన ఓటర్ల పేర్ల సంఖ్య అనేది, లోక్‌సభ ఎన్నికల గెలుపు మార్జిన్‌లను మించిన రేంజులోనే కొనసాగింది. ప్రత్యేకించి వీటిలోని 44 అసెంబ్లీ స్థానాల్లో 2021లో గెలిచిన అభ్యర్థి మెజారిటీ ఓట్ల కంటే తొలగింపునకు గురైన ఓటర్ల పేర్లే చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి.
ప్రస్తుతం ఈ సున్నితమైన సీట్లలో 24 టీఎంసీ, 20 బీజేపీ చేతుల్లో ఉన్నాయి. అత్యంత రాజకీయ సున్నితత్వం కలిగిన ఈ అసెంబ్లీ సీట్లను జిల్లాలవారీగా చూస్తే, పూర్వ, పశ్చిమ బర్ధమాన్, నాదియా జిల్లాల్లో 5 చొప్పున ఉన్నాయి. ఉత్తర 24 పరగణాలు, పశ్చిమ మేదినీపూర్ జిల్లాల్లో4 చొప్పున, కూచ్ బెహార్, దక్షిణ దినాజ్‌పుర్, ముర్షిదాబాద్ జిల్లాల్లో 3 చొప్పున, పూర్బ మేదినీపూర్, హౌరాలో 2 చొప్పున ఉన్నాయి.

ఫలితం తారుమారయ్యే ఛాన్స్
ఓటర్ల పేర్ల తొలగింపులు భారీగా జరిగిన స్థానాలు, గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీ వచ్చిన స్థానాలపై ఇప్పుడు టీఎంసీ, బీజేపీ ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. ఈ సున్నితమైన స్థానాలకు అధికార పీఠాన్ని డిసైడ్ చేసే శక్తి ఉందని అన్ని పార్టీలు ఇప్పటికే గుర్తించాయి. ప్రస్తుత రాజకీయ, ఓటరు జాబితా సమీకరణాల ప్రకారం పోలింగ్ సరళిలో కనీసం ఒక్క శాతం మార్పు వచ్చినా ఈ సున్నితమైన సీట్లలో దాదాపు 15 చోట్ల ఫలితం తారుమారు అవుతుందని పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ పోలింగ్ సరళిలో రెండు శాతం మార్పు వస్తే, 20కిపైగా సీట్లలో ఫలితం మారిపోతుందని వారు అంచనా వేస్తున్నారు. ఈ 65 హాట్ సీట్లలో ఎలాంటి ఫలితం వస్తుంది? అంతిమంగా బంగాల్ అధికార పీఠం ఎవరి చేతికి చిక్కుతుంది? అనేది తెలియాలంటే ఇంకొన్ని వారాలు వేచిచూడాల్సిందే.


## అమెరికాలో బొబ్బిలి టెకీ మృతి..

- పుట్టినరోజు నాడే విషాదం!

**టీ మీడియా,ఏప్రిల్12 ,బొబ్బిలి:**



అమెరికాలో విషాదం నెలకొంది. ఏపీకి చెందిన యువకుడు స్నానానికి చెరువులో దిగి మరణించాడు. పుట్టిన రోజు నాడే ప్రాణాలు కోల్పోవడంతో అతని స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీనివాస్, రమ దంపతుల కుమారుడు సాయి శ్రీ హరికృష్ణ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం ఎంఎస్ చేసేందుకు అమెరికా వెళ్లాడు. చదువు పూర్తి కాగానే మూడు నెలల కిందట అక్కడే ఉద్యోగం కూడా సంపాదించాడు. ఇదిలా ఉంటే శనివారం తన పుట్టిన రోజు కావడంతో స్నేహితులతో కలిసి బయటకు వెళ్లాడు. అక్కడే చెరువులో స్నానం చేస్తుండగా అందులో మునిగి చనిపోయాడు.పుట్టిన రోజు నాడే దేశం కాని దేశంలో తమ కుమారుడు మరణించడంతో హరికృష్ణ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. హరికృష్ణ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## ఇంటర్ ఫలితాల్లో ఈసారీ బాలికలే టాప్

**మొదటి ఏడాది 3,23,807 మంది విద్యార్థుల ఉత్తీర్ణత**

**టీ మీడియా,ఏప్రిల్12,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఆ బోర్డు సెక్రటరీ యోగితా రాణా, ఇతర అధికారులతో కలిసి ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. పరీక్షల్లో పాస్ అయిన వారికి అభినందనలు తెలిపిన కేశవరావు, ఫెయిల్ అయిన వారు చింతించొద్దన్నారు. 'పరీక్షల్లో పాసైన విద్యార్థులకు శు భాకాంక్షలు. పుస్తకంలో ఉన్న దాన్ని అర్థం చేసుకోవడమే కాదు, బయట ప్రపంచాన్ని సైతం అర్థం చేసుకోవడమే పూర్తి నాలెడ్జ్. ఫెయిల్ అయిన వారు చింతించొద్దు. తదుపరి సప్లమెంటరీ పరీక్షలపై దృష్టి సారించాలి' అని సూచించారు.ఈ ఏడాది మొత్తం 9 లక్షల 70 వేల 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇంటర్ ఫస్టియర్‌లో 3,23,807 మంది, సెకండియర్‌లో 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 74.40 శాతం బాలికలు, 57.69 శాతం బాలురు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో 78.65 శాతం బాలికలు, 62.50 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు.

వాట్సాప్‌లోనూ ఫలితాలు
ఇంటర్? ఫలితాలను ఈసారి వాట్సాప్‌లోనూ చూసుకునే అవకాశం కల్పించారు. ఇందుకు స్మార్ట్?ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని, దానికి 'ఎఱ' అని మెసేజ్ చేసిఅని టైప్ చేయడం ద్వారా రిజల్ట్స్?ను చెక్ చేసుకోవచ్చు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2025 ఫస్టియర్‌లో 66.91 శాతం ఉండగా, ఈసారి 66.94 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సెకండియర్‌కు సంబంధించి 72.43 శాతం కాగా, ఈ ఏడాది 75.61 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బీసీ వెల్ఫేర్ విద్యార్థుల్లో ఫస్టియర్ జనరల్‌లో 86 శాతం, సెకండియర్‌లో 90 శాతం ఉత్తీర్ణత సాధించారు.